

బాధితుడికి ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రానికి చెందిన చంద్రుడు గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరగిపోయాయి. అతనికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహాయ సహకారాలు అందిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కూడా నిధులు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండిరిలీఫ్ ఫండ్ ద్వారా 48000 రూపాయలు ఆదివారం ఉదయం వైస్ ఎంపీపీ వెంకటాచారి ఆధ్వర్యంలో ఇచ్చారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు,మాజీ సర్పంచ్ ఆచారి,బాలానగర్ ఏఎంసి డైరెక్టర్ నర్సిములు,మాజీ మండల అధ్యక్షులు యాదగిరి గౌడ్ , గ్రామ అధ్యక్షుడు రవికుమార్,వార్డు సభ్యులు అఫ్సర్ ఖాన్, కాటికే రాజు, తదితరులు పాల్గొన్నారు.



హమాలీ కార్మికుల అవస్థలు

- రైతుల కోసం వినేది ఎవరు.
- వడ్లు తూకం చేసి వారం రోజులు గడిచిన కల్లాల్లోనే..
- మిల్లర్ల నిర్వాహకంతో రైతుల వద్దకు రాని లారీలు.
- లారీల కోసం ఎదురుచూస్తున్న హమాలీలు
- వారం రోజులకు వెయ్యి రూపాయలు కూలి
- పట్టించుకొని పాలకులు





నవతెలంగాణ- బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గోదాం వద్ద 10 లారీలకు పైగా పర్మిట్లుగా తీసుకొని తూకం చేసి సిద్ధంగా ఉన్న వరి బస్తాలు రైతు వేదిక వద్ద పడిఉన్నాయి. కేవలం రెండు లారీలు మాత్రమే వెళ్ళాయి. మిల్లర్లు బస్తాకు రెండు కిలోలు కోత అయితేనే వడ్ల బస్తాలు పంపాలని చెప్పారని రైతులు తెలిపారు. దీంతో ఎవ్వరూ రాకపోవడంతో రైతులు ప్రతి రోజు లారీల కోసం ఎదురుచూస్తున్నారు.బాలానగర్ ప్రాథ మిక వ్యవసాయ శాఖ ద్వారా కొనుగోలు చేసిన వడ్లు గోదాం వద్దనే కల్లాల వద్ద ఎండకు ఎండుతున్నాయి. వానకు తడుస్తున్నాయి రైతుల గోడు వినే వారే లేరు .బాలానగర్ మండల పరిధిలోని మోతీగనాపూర్. పెద్ద రేవెల్లి, ఎమ్మాజీపూర్,చిన్న రేవెల్లి ,మోదం పల్లి ,పెద్దాయపల్లి గ్రామాలల్లో ఇటీవల రైతు వేదిక భవనాల వద్ద మరి కొనుగోలు కేంద్రాలను అది , కారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఒక్కొక్క వరి కొనుగోలు కేంద్రం వద్ద పదిమంది హమాలీలు పది రోజు పనిచేస్తే పూట గడపటం లేదు. గత్యంతరం లేక కాలం గడుపుతున్నట్లు హమాలీలు తెలిపారు.

గోదాం వద్దకు వచ్చిన వడ్లకు తూకం చేయడం కూర్చోవడమే తప్ప కూలి పడటం లేదని హమాలీలు తెలిపారు. తూకం చేసిన ధాన్యం కూడా లారీలు రాక పోవడంతో మేమేమీ చేయలేక పోతున్నామన్నారు. ఇప్పటికైనా రైస్ మిల్లర్ లారీలను పంపితే తూకం చేసిన వరి ధాన్యాన్ని పంపిస్తామని వారన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి. మంత్రులు రైతుల వద్ద తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రకటనలు చేశారు. తప్ప ఇక్కడ తూకం చేసిన వడ్లను తీసుకువెళ్లే వారే లేకపోవడంతో హమాలీలు ఎదురుచూస్తున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మండల పరిధిలోని పెద్దాయి పల్లిలో రైతు వేదిక వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నప్పటికీ లారీలు రాకపోవడంతో ఎక్కడి వడ్లు అక్కడనే ఉండిపోయాయి.


ఫైల్ ఫోటో

ధాన్యం నిల్వల కోసమే గోదాములు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రైతుల పండించిన పంటను మద్దతు ధర వచ్చేంతవరకు నిల్వలు చేసుకునేందుకు ప్రభుత్వం గోదాములు నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిందని డీసీసీబీ జిల్లా ఇంచార్జి చైర్మన్ కోరంగుని వెంకటయ్య అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 1 కోటి 84 లక్షల రూపాయల అంచనా విలువతో 2500 మెట్రిక్ టన్నుల పరిమాణంతో నిర్మించిన నూతన గోదామును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చిందని ప్రస్తుతం ఆ సత్ఫలితాలు రైతులే అందుకుంటున్నారని తెలిపారు. బ్యాంకు సహకారంతో నిర్మించిన ఈ గోదాం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కే నర్సింహులు, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కరరావు, కౌన్సిలర్లు కిషోర్ నరసింహులు, పాషా, మోతిలాల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుదీప్ రెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మిడ్జిల్

కులాలు, మతాలు వేరువేరు అయిన కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్న తోటి విద్యార్థులు ఆపదలో ఉన్న స్నేహితుడికి పది వేల ఆర్థిక సాయం అందజేశారు. 1997-98 సంవత్సరంలో మిడ్జిల్ జిల్లా ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్నారు. మండలంలోని బోయినపల్లి గ్రామానికి చెందిన దీపక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో తోటి స్నేహితులు తెలుసుకున్నారు. ఆదివారం దీపక్ ఇంటికి వెళ్లి పదోతరగతి పూర్వ విద్యార్థులు శ్రీనివాసులు ,శంకర్, శ్రీను ,రామకృష్ణ, ఆంజనేయులు, పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మా తోటి విద్యార్థి అయిన దీపకు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. తోటి విద్యార్థులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటే ఇప్పుడు కూడా మర్చి పోరని తెలిపారు.

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను సద్వినియోగం చేసుకోండి

- ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్



మహబూబ్ నగర్ : హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొపే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్చార్జీ జాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ క్విజ్ పోటీల్లో పాల్గొనేవారు జూన్ 1 వరకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 2న పోటీలు ఉంటాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహించి ప్రతి నియోజకవర్గం నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి వరుసగా ల్యాప్ టాప్, స్మార్ట్ ఫోన్, ట్యాబ్ తోపాటు 40 కన్సోలేషన్ బహుమతులు అందజేస్తామని తెలిపారు. జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఆవేజ్ మాట్లాడుతూ ఆన్ లైన్ క్విజ్ పోటీల్లో జిల్లాకు చెందిన యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు వెబ్ లింక్ తో కూడిన ఎస్ఎంఎస్ పొందడానికి 7661899899కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శులు రమేశ్, శేబర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు అజయ్. ఫాహద్, జిల్లా కార్యదర్శులు పురుషోత్తం,ఆమేర్, సోహైల్, ఆఫ్రోజ్, సాయి తేజ పాల్గొన్నారు.

జిల్లాలో తైక్వాండోను క్షేత్రస్థాయికి తీసుకెళ్తాం

మహబూబ్ నగర్ : జిల్లాలో తైక్వాండో క్రీడను క్షేత్రస్థాయికి తీసుకెళు తామని జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కోచ్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి తైక్వాండో శిక్షణా శిబిరాన్ని ఆదివారం సురేందర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత క్రీడాంశాల్లో తైక్వాండో క్రీడకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. జిల్లా క్రీడాకారులు తైక్వాండోలో ప్రతిభ చాటాలని, రాష్ట్ర, జాతీయస్థాయి టోర్నీల్లో పతకాలు సాధించాలని కోరారు. ప్రతిభగల తైక్వాండో విద్యార్థులకు అసోసియేషన్ తరపున ప్రోత్సహిస్తామని తెలిపారు. వేసవి తైక్వాండో శిక్షణా శిబిరాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి శిబిరాల వరకు కాకుండా నిరంతరం తైక్వాండో ప్రాక్టిస్ చేయాలని సూచించారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ కు, కోచ్ లకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తైక్వాండో కోచ్ శంకర్, సీనియర్ తైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడా తండా గ్రామనికి చెందిన సభవత్ చాంది భాయి వివాహానికి 10 వేలు, అగ్రహారం పొట్లపల్లి ఎర్రోళ్ల అనూష వివాహానికి రూ. 10 వేలు , చుక్కంపేట్ గ్రామపంచాయతీకి చెందిన మాంచాల లక్ష్మయ్య కుమార్తె హేమలత వివాహానికి రూ. 10 వేలు, అందజేశారు. గుండ్ల పొట్లపల్లి గ్రామపంచాయతీకి చెందిన కూతురు శ్రీ దివ్య వివాహానికి 10 వేలు, రూపాయలు కుత్నేపల్లి గ్రామపంచాయతీకి చెందిన బూడిగ జంగం మాసయ్య కూతురు కవిత వివాహానికి 10 వేలు, రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కీశే గానుగ మీది రాములు కూతురు మౌనిక వివాహానికి 10 వేలు, రూపాయలు బీఆర్ఎస్ పార్టీ యువ నేత జడ్చర్ల నియోజకవర్గ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి అందజేశారు. ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 60,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాందినర్సింహ నాయక్, సేవాలాల్ సేన అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, చుకంపేట్ సర్పంచ్ మాంచాల కృష్ణయ్య, మల్లేష్, రాజు, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్య నాయక్, కాశన్న, బాలానగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, అల్వాల శ్రీశైలం పార్టీ గ్రామ అధ్యక్షులు రంజిత్ నాయక్, హీర్యా నాయక్, రాజ్య నాయక్, పెంట్యా వల్యానాయక్, నార్యనాయక్, రఘు, శ్రీనివాసులు, పీర్యా, శంతోష్, బాలకోటి, శివకుమార్, సర్పంచ్ తనయుడు శ్రీనివాస్, యువసేన గ్రామస్తులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- బాలానగర్

పాదయాత్ర లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ కొబ్బరి బోండాలు పంపిణీ చేసిన తిరుపతి పాలమూరు జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలం కొల్లూర్ గ్రామంలో పాదయాత్ర కొనసాగిస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకులు నాయకులు,మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ను ఆదివారం బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి కలిశారు.పాదయాత్ర సందర్భంగా వడ దెబ్బ తగిలి విశ్రాంతి తీసుకుంటున్న భట్టినీ వారు కలిసి వారు త్వరగా కోలుకోవాలని కోరారు. మళ్ళీ వారి పాదయాత్ర కొనసాగించాలని కోరారు. పాలమూరు జిల్లా లో పేద ప్రజలు,రైతులు విద్యార్థులు,యువకులు సమస్యలు మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర వల్ల పాలమూరు జిల్లా ప్రజలకు మేలు జరగుతుందన్నారు. వారి పాదయాత్ర వల్ల పాలమూరు జిల్లా లో కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం రానుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్ ,శ్రీనివాస్. గోవర్ధన్ యాదవ్ . హాతి రామ్ . బాలకృష్ణ యాదవ్ (బాలు) ,శ్రీశైలం పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో ప్రతిభచాటాలి

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్
- కింగ్ షోటోకాన్ ఆధ్వర్యంలో కిక్ బాక్సింగ్ శిక్షణ



నవతెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా క్రీడాకారులు కిక్ బాక్సింగ్ క్రీడలో ప్రతిభ చాటాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో 25వ వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు ప్రత్యేకంగా కిక్ బాక్సింగ్ శిక్షణ అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శివరాజ్ మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. కిక్ బాక్సింగ్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించి పతకాలు సాధించాలని కోరారు. ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. కింగ్ షోటోకాన్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో 25 ఏళ్ల నుంచి వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరం నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు జహంగీర్ పాషా ఖాద్రీ, రవి నాయక్ ప్రత్యేకంగా కిక్ బాక్సింగ్ శిక్షణ అందజేశారు. కింగ్ షోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ వచ్చేనెల 4వ తేదీన హెచ్ బి ఫంక్షన్ హాల్ లో వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో 43వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శరత్ బాబు, కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ చైర్మన్ లక్ష్మణ్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, టీఎస్ టీ యూ అసోసియేట్ అధ్యక్షులు హమీద్ అలీ, ఇబ్రాహీం, రహమాన్ పాష, మతీన్ ఉర్ రహెమాన్, సీనియర్ బ్లాక్ బెల్టు విద్యార్థులు మహేష్, ఖాజాపాష, షరీఫ్ ,సాయి ప్రణీత్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం శ్రీహనుమాన్ ఎకరాటే, యోగా అసోసి యేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ ఉపాధ్యక్షులు కె.నర్సింలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులు రాణించాలని కోరారు. ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు. బెల్టులు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ మాట్లాడుతూ కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో అక్షయ, వైష్ణవి, శివశంకర్ బ్లాక్ బెల్ట్ లు, మనస్విని, రాంచరణ్ మెరూన్, ఆరాధ్య బ్లూ బెల్ట్, సాయి చరణ్, గౌతంసాయి ఆరెంజ్ బెల్టులు, గణేష్ , భువనేశ్ గ్రీన్ బెల్టు లు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సురేష్ కుమార్ బుచ్చన్న, ప్రతాప్, శ్రీనివాసులు. సాంబశివుడు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును నీరుగార్చిన బీఆర్ఎస్

- ప్రాజెక్టుపై లక్ష్మారెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్న సంగతి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి గుర్తు పెట్టుకోవాలని, విలేకరుల సమావేశంలో లక్ష్మారెడ్డి వ్యాఖ్యలను మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి ఖండించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నిన్న మహబూబ్ నగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై చేసిన అసత్య, అవగాహన లేని ఆరోపణలను ఖండిస్తూమన్నారు. రంగారెడ్డి పై లక్ష్మారెడ్డి చేసిన అవగాహన లేని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామనితెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. 38 వేల కోట్లతో పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు సంబంధించి 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం కోసం జూరాల నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తరలించేలా డిజైన్ చేయడం జరిగిందన్నారు. రీడిజైన్ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు.

రీడిజైన్ పేరుతో కేసీఆర్ మళ్ళీ 2015లో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి భూమి పూజ చేశారని తెలిపారు. భూమి పూజ అనంతరం ఏర్పాటుచేసిన శంకుస్థాపన సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మూడేళ్లలో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలికి, 8 ఏళ్లు గడిచిన పనులు పూర్తి చేయలేదన్నారు. ఇప్పటికీ ప్రాజెక్టులో 60 శాతం పనులు కూడా పూర్తి చేయకపోవడానికి ఉమ్మడి జిల్లా మంత్రుల, ఎమ్మెల్యేల నిర్లక్ష్య వైఖరి కారణమని వారు ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి పై కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి ప్రాజెక్టు పనుల జాప్యానికి కారణం అవుతున్నారని లక్ష్మారెడ్డి చేసిన వాక్యాలు పూర్తిగా ఖండిస్తున్నామన్నారు, పాలమూరు - రంగారెడ్డి పై కేసులు వేసిన నాయకులు టిఆర్ఎస్ లోనే ఉన్న సంగతి లక్ష్మారెడ్డి గారు మరవద్దని గుర్తుకు చేశారు.ఒక వైపు పాలమూరు, రంగారెడ్డి తర్వాత ప్రారంభించిన కాళేశ్వరం పూర్తయిన నేటికి పాలమూరు , రంగారెడ్డి పనులు పూర్తి చేయకపోవడం బిఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని జియంఆర్‌గారు ఫైర్ అయ్యారని తెలిపారు. దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై కెసిఆర్ ప్రభుత్వం వివక్ష చూపుతుంటే ఇక్కడి మన ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. మరి ముఖ్యంగా కర్వేన ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పూర్తి చేయడంలో దేవరకద్ర కాంట్రాక్టర్ కామ్ ఎమ్మెల్యే పూర్తిగా విఫలం చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిలబడి వీవోఏల నిరసన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ఐకెపి- వీవోఏ లా ఉద్యోగుల సంఘం సిఐటియూ అనుబంధం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 35వ రోజు సమ్మెలో భాగంగా టీటీడీ కళ్యాణ మండపం దగ్గర చెవిలో పువ్వులు పెట్టుకొని మోకాళ్లపై నిలబడి నిరసన కార్యక్రమం చేపట్టారు.తెలంగాణ ఐకేపీ వీవోఏ లా ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ 35 రోజులుగా సమ్మె చేస్తున్న సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గ్రామాలలో మహిళలను ఐక్యపరిచి సంఘాల ఏర్పాటు చేసి ,బ్యాంకులకు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తున్న వీవోఏలకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు.

శ్రమకు తగ్గ ఫలితం అమలుపరచాలని షర్ప్ నుంచి ఐడి కార్డులు, సర్ప్‌ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.వీవోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వష్యా బేగం మాట్లాడుతూ అత్యధికులు మహిళలే ఈ రంగంలో పనిచేస్తున్నారని తెలిపారు. వారి యొక్క శ్రమకు తగ్గిన ఫలితం ఇవ్వకుండా కేవలం 3900 రు ఇస్తూ శ్రమను దోచుకోవడము అన్యాయమన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా వీవోఏలుగా పనిచేస్తూ మహిళలను ఆర్థికంగా ఎదగడానికి వీవోఏలు క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గొర్రె తోకడు బెత్తెడు మాదిరిగా రూ 3900 ఇవ్వడం అన్యాయమన్నారు. జడ్చర్ల మండల అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ వీవోఏలు శక్తికి మించిన పనులు చేస్తూ ప్రతి గ్రామంలో మహిళలకు లోన్ ఇప్పించి రికవరీ చేయిస్తూ మంచి ఫలితాలను ఇస్తు మహిళా గ్రూపులను ఏర్పాటు చేయడంలోనూ క్షేత్రస్థాయిలో పని చేయిస్తున్నారని తెలిపారు. అట్లాంటి వీవోఏల జీతాలు పెంచకపోవడం కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసనలు తెలిపారు. 22వ తారీకు కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నామని వారు వెల్లడించారు ఇందులో వెంకటయ్య ధర్మానాయక్ ,ఆంజనేయులు జయమ్మ భార్గవి ,సంధ్య, శ్రీలత ,శారద ,అలివేల మంజుల తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్ గాంధీ సేవలు దేశం ఎన్నటికీ మర్చిపోదు'



నవ తెలంగాణ మహబూబ్ నగర్

భారత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలసి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుని వారి సేవలను గుర్తు చేశారు. 18 సంవత్సరాల ప్రతి పౌరుడికి ఓటు హక్కు స్వయం పరిపాలన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చట్టాలు అనేక అంశాలను భారత ప్రధానిగా పనిచేసినప్పుడు ఆయన తీసుకున్నారని తెలిపారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఐక్యంగా ప్రజల పక్షా నిలబడి కొట్లాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దామంటూమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు దేశం శాస్త్ర సాంకేతిక రంగాలల్లో అభివృద్ధి చెందడానికి కారణం రాజీవ్ గాంధీ కృషియేనని తెలిపారు. యువతకు 21 సంవత్సరాలు కాకుండా 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసా, యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి,పుల్లయ్య, మై భయ్యా,సందీప్ కుమార్,కృష్ణ,షఫీ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పకడ్బందీగా విధులు నిర్వహించాలి : డీఎస్పీ



నారాయణపేట టౌన్ : పకడ్బందీగా విధులు నిర్వహించాలని డీఎస్పీ కే. సత్యనారాయణ హోంగార్డులకు సూచించారు. ఆదివారం డీఎస్పీ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు..జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు నారాయణపేట ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో హోంగార్డు దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని హోంగార్డులను అడిగి తెలుసుకున్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, మ్యూచువల్ ట్రాన్స్ఫర్, విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సమస్యలు తదితర విశాయాలపై అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లో అన్ని రకాల విధులు నిర్వర్తించే వారు ఒక్క హెూంగార్డులు మాత్రమేనని అన్నారు. హెూంగార్డులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని అన్నారు. వారు నిర్వర్తించే విధుల పట్ల రోల్ క్లారిటీ ఉండాలని, శాంతిభద్రతలు పరిరక్షించడంలో హోంగార్డుల పాత్ర కీలకం అని అన్నారు. విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, సమయపాలన అవసరమన్నారు. విధులు నిర్వహించే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు డేవిడ్ , విజయకుమార్, కృష్ణయ్య, ఆర్ఎస్ఐ ఇందిరా ,హోంగార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్ ఓ సీని లబ్దిదారులకు అందజేశారు. నారాయణపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కు రూ.2 లక్షల 50 వేలు, భైరంకొండ గ్రామానికి చెందిన బేబీ మేఘనకు రూ. 2 లక్షలు, గోల్కొండ మండలం వింజమూరు గ్రామానికి చెందిన కే. మల్లమ్మ రూ.2 లక్షల 50 వేలు ఎస్ఓసీలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు వరం సీఎం సహాయనిధి అని అన్నారు. మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఎస్ఓసీని అందుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యే సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏ. శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు వేపూరి రాములు, బీఆర్ఎస్ నాయకులు, వివిధగ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.

అప్పరాలలో భారీ మొసలి ..



కొత్తకోట : కొత్తకోట మండలంలోని అప్పరాల గ్రామంలో జూరాల ఎడమ కాలువలో భారీ ముసలిని స్నేక్ సొసైటీ సభ్యులు పట్టుకున్నారు. గ్రామ యువకులు బాలకృష్ణ, సర్పంచ్ భర్త శంకర్‌లు వారికి సమాచారం ఇవ్వడంతో వనపర్తి జిల్లాలో పోలీస్ విధులు నిర్వహిస్తున్న సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు, చిర్ల కృష్ణ సాగర్ అప్పరాలకు మిత్ర బృందంతో కలిసి వచ్చారు. కాల్వలో దిగి చాకచక్యంగా మొసలిని యువకుల సహకారంతో పట్టుకున్నారు. భారీ ముసలి 130కేజీలు, 9పిట్ల పొడవు ఉందని కృష్ణ సాగర్ తెలిపారు. వనపర్తి డీఎఫ్ఓ నవీన్ కుమార్ రెడ్డి సూచన మేరకు.. జూరాల డ్యాంలో వదిలేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు నాగశేషు, నవీన్, సురేష్, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బీఎస్పీ మండల కార్యదర్శిగా నాయకంటి కృష్ణ



అలంపూర్ : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మండల కార్యదర్శిగా నాయకంటి కృష్ణను ఎన్నుకున్నారు. ఆదివారం బహుజన యాత్రలో భాగంగా ఎర్రవల్లికి వచ్చిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో నాయకంటి కృష్ణ బీఎస్పీలో చేరారు. సందర్భంగా ప్రవీణ్ కుమార్ పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం అలంపూర్ మండల కార్యదర్శిగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ ఇఛార్జి కనకం బాబు, నియోజకవర్గ అధ్యక్షులు మహేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామని సుంకన్న , బూత్ అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



కొత్తకోట : మండల కేంద్రంలో ఆదివారం మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ 32 వర్ధంతి సందర్భంగా కొత్తకోట మండల కేంద్రంలో చౌరాస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ అతి చిన్న వయసులో రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు.దేశానికి దిశా,నిర్దేశం చూపిన మార్గద ర్శకుడు భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అ న్నారు. దేశంలో నూతనంగా ఐటీ రంగాన్ని తీసుకొచ్చి సంకేతిక విప్లవాని సృష్టించారని పేర్కొన్నారు. 18 సంవత్సరాల వయసుకే ఓటు హక్కు కల్పించి యువతను ప్రోత్సహించారని మండల కాంగ్రెస్ నాయకులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పల్లెపాగు ప్రశాంత్, గొల్ల బాబు, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎన్ జే బోయోజ్,పి.కృష్ణారెడ్డి,మేస్త్రీ శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, నాటేల్లి బీచు పల్లి యాదవ్,చీర్ల నాగన్న సాగర్, అపరాల కేశవులు, రాణి పేట సురేందర్ రెడ్డి, పి,మొహన్ రెడ్డి,గంగు బాల్ రెడ్డి,పి రవిందర్ రెడ్డి, కురుమూర్తి నాయుడు, ముస్తఫా, రాములు యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నవీకరించుకోండి

ఆత్మకూరు : మదనపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆధార్ నవీనీకరణ కార్యక్రమం కొనసాగుతుందని ఈనెల 23, 24 నెల్విడి , 25న నర్సింగాపురం, 26న కొ న్నూరు పెద్ద తండా , 27న ద్వారకా నగర్, 30 నుంచి జూన్ 1 వరకు కొన్నూరు, జూన్ 2 ,3 తిరుమలాయపల్లి, జూన్ 6న రామన్ పాడు, జూన్ 7 నుంచి 9 వరకు మదనపురంలో ఆధార్ అప్డేషన్ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఉండేకోడ్‌లో వడగళ్ల వర్షం



నర్వ : మండలంలోని ఉండేకోడ్ గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగు శబ్దాలతో కూడిన భారీ వడగళ్ల వర్షం కురి సింది. ఉదయం నుంచి సాయంత్రం 4గంటల వరకు విపరీతమైన ఎండ ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ ఈదురు గాలులతో పాటు వడగళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎండల తీవ్రతకు ఉక్క పోతకు గురైన ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనం కల్గించింది.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

అలంపూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కన్వీనర్ జీకే.ఈదన్న ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తక్షణమే రెండో విడత గొర్ల పంపిణీ చేపట్టాలని, గతంలో లబ్దిదారుల నుంచి డీడీలుగా తీసుకున్న నగదును తిరిగి వారి ఖాతాలో జమ చేయాలని కోరారు. గొర్రెలకు బదులుగా నగదును లబ్దిదారులకు అందజేయాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లే గోపాల హాజరవుతారని పేర్కొన్నారు. ధర్నాను గొర్రెలు, మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మొక్కజొన్న కొనుగోళ్లపై ఆంక్షలు..!

- ఆందోళనలో అన్నదాతలు
- పట్టించుకోని అధికారులు
- ఆంక్షలు ఎత్తివేయాలని రైతన్నల వేడుకోలు
- ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి





ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లపై ఆంక్షలు విధించడంతో ఇబ్బందుల మధ్యన రైతులు ధాన్యాన్ని అమ్ముకునే దుస్థితి నెలకొంది. అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కలుగొట్ల వ్యవసాయ సహకార సంఘం ద్వారా మొక్కజొన్నను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేపట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా 135 మంది రైతుల నుంచి 12వేల తొమ్మిది వందల ఐదు బస్తాలు కొనుగోలు చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది. మండలంలో ఇంకా దాదాపు 2000వేల క్వింటాళ్ల వరకు మొక్కజొన్నలు రైతుల దగ్గర ఉన్నట్లు అంచనా. రైతులు మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకొచ్చి కొన్ని రోజులు గడిచిన కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. ఏమన్నా అంటే నాణ్యత లేదని, మ్యాక్స్ లేదని తదితర సాకులు చూపుతో రైతును ఇబ్బందులు పాలు చేస్తున్నట్లు రైతు ఎల్లన్న తెలిపారు. రబీలో పండిన మొక్కజొన్న పంటను నాణ్యవంతంగా కనబడేందుకు మిషన్ ద్వారా తూర్పారబట్టి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్న హామీ అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. గిట్టుబాటు ధర కో సం ఆశ పడితే అనేక ఇబ్బందులకు గురిచేస్తూ ప్రభుత్వం మొక్కజొన్నను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లకు విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి. నిబంధనలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. మొక్కజొన్నలో మ్యాక్స్ శాతం 14 ఉండాలని చెత్త,చెదారం లేకుండా సన్నగింజలు కన బడకుండా ఉండాలని పెట్టడంతో రైతులు అనేక సమస్యల మధ్యన ధాన్యం అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. వేల క్వింటాళ్లు బయట దళారులకు అమ్ముకొని నష్టపోయామని పలువురు రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిబంధనలు ఎత్తివేసి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైన రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తీసుకు వచ్చిన వెంటనే కొనుగోలు చేసేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిబంధనలు సడలించాలి..



మార్కెట్ యార్డ్‌కు ధాన్యం తీసుకువచ్చి నాలుగు రోజులు గడిచింది. తేమ శాతం లేదని నిరీక్షించాలని అధికారులు పేర్కొన్నారు. ఇల్లు, కుటుంబాన్ని వదిలిపెట్టి వచ్చినా. ఆకలితో అలమటిస్తూ.. రాత్రి వేళలో పందులు, ఈగల బెడదతో కాలం వెల్లదీయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంకా ఎన్నిరోజులు వేచిచూడాలో తెలియని పరిస్థితి. రైతుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం నిబంధనలు ఎత్తివేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలి.

- రాముడు, రైతు

పల్లెల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే బీరం



పాన్‌గల్ : పల్లెల అభివృద్ధే లక్ష్యం అని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పాన్ గల్ మండలం బండపల్లి గ్రామంలో 82.13 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీరోడ్లు, సైడ్ కాలువలు, డంపింగ్ యార్డు, స్కూల్ ప్రహరీ,క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ తదితర పనులను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం.కేసీఆర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారని, పల్లెల అభివృద్ధే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుం దని ఎమ్మెల్యే అన్నారు. సీఎం. కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోని ఇతం రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని అ న్నారు. అంతకు ముందు ఎండను సైతం లెక్క చేయకుండా ఎమ్మెల్యేపై ఉన్న అభి మానంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



పానగల్ : పానగల్ మండలంలోని 28 గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సర్పంచుల సంఘం పానగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డికి ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటయాదవ్ , ఆ సంఘం గౌరవ అధ్యక్షులు బాల్యానాయక్‌లు మాట్లాడుతూ గ్రామపంచాయతీకి రావ లసిన నిధులు 19 నెలల నుంచి రావడం లేదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో పది లక్షల నుంచి 50 లక్షల వరకు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచులు అప్పుల కోరల్లో కురుకు పోయారన్నారు. గ్రామాల్లో రెండేళ్ల నుంచి ఎల్ఈడీ బల్బులను సర్పంచులకు అప్పగించకుండా స్వచ్ఛంద సంస్థకు అప్పగించడంతో అప్పటి నుంచి ఆ సంస్థ వారు గ్రామాల్లో బల్బులు ఇయ్యలేదని, దీంతో గ్రామాల సర్పంచులు రెండు సంవత్సరాల నుంచి అప్పులు చేసి ఎల్ఈడీ బల్బులు వేస్తే దాదాపు పది లక్షల వరకు బిల్లు కావడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం , కొత్త గ్రామపంచాయతీ భవనం, ఇంకుడు గుంత, నర్సరీ తదితర అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ వాటికి బిల్లులు రాలేదని వాపోయారు. గ్రామాల్లో లీకేజీ పైపులైను, డ్రైనేజీలు వివిధ అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ కూడా బిల్లులు చెల్లించలేదని, దీంతో గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించలేకపోతున్నట్లు పేర్కొన్నారు. ఎల్ఈడీ బల్బులు వేసేందుకు గ్రామపంచాయతీ అప్పగించాలని కలెక్టర్, ఎమ్మెల్యేను గత ఐదు నెలల కిందట కోరినట్లు సర్పంచులు పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎల్ఈడీ బల్బులు సర్పంచులు వేస్తు న్నారని, వనపర్తి జిల్లాలో అమలు చేయడంలేదని ఈ సంఘటన పైన శాసనసభ్యులకు జిల్లా పంచాయతీ అధికారులకు దృష్టికి తీసుకువస్తే.. నెలరోజుల్లో పరిష్కరిస్తామన్న అధికారులు రెండేళ్లు గడుస్తున్నప్పటికీ పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు రాకుంటే సర్పంచులు ఆత్మహత్యలే శరణ్యం అని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి గ్రామ పంచాయతీకి రావలసిన నిధులు, పెండింగ్‌లో ఉన్న నిధులు ప్రతి గ్రామపంచాయతీలో రికార్డ్ ప్రకారంగా నిధులు విడుదల చేయాలని సర్పంచులు కోరారు. మే నెల 30 తేదీ వరకు సర్పంచుల సమస్యలను పరిష్కరించకపోతే జూన్ 2 నుంచి ఉద్యమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.

కంప్యూటర్ విద్యతోనే భవిష్యత్



వీపనగండ్ల : కంప్యూటర్ లేనిదే ప్రస్తుతం ఏ రంగాన్ని ఊహించుకోలేము.. చేతిలో ఎన్ని డిగ్రీలు ఉన్న ఉద్యోగాలు కావాలంటే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అదనపు అర్హత. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో చిన్ననుంచి పెద్దస్థాయి ఉద్యోగాల వరకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వీలు చిక్కినప్పుడల్లా కంప్యూటర్ సబ్జెక్టులు లేనివారు సైతం కోచింగ్‌లు తీసుకుంటున్నారు. వేసవికాలం సెలవులు కావడంతో పాఠశాల నుంచి కళాశాల విద్యార్థులు, గృహిణులు కంప్యూటర్ కోచింగ్‌కు వెళ్తున్నారు. అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో కంప్యూటర్ లేనిదే పని జరగదు.. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలన్నా.. పోటీ పరీక్షలు రాయాలన్నా కంప్యూటర్ పరిజ్ఞానం అవ సరం. సాంకేతిక పరిజ్ఞానం కోసం కోచింగ్ సెంట ర్లకు వీపనగండ్ల మండలంలోని 14 గ్రామపంచాయతీలో కొంతమంది పట్ట ణాలకు వెళ్లి యువతీ,యువకులు, విద్యార్థులు పెబ్బేరు,కొల్లాపూర్, వనపర్తి కొంతమంది విద్యార్థులు వీపన గండ్లలోని కంప్యూటర్ కోచింగ్ సెంటర్ కు వచ్చి నేర్చుకుంటున్నారు. డిగ్రీ బీటెక్ విద్యార్థులు కూడా కంప్యూటర్‌కి చెందినవారు వచ్చే సెమిస్టియర్లో ఉన్న అంశాలపై ఇతర పట్టణాలకు వెళ్లి కోచింగ్ తీసుకుంటున్నారు.ఉద్యోగాలకు వెళ్లిన వారికి సైతం ఉదయం సాయంత్రం బ్యాచ్ లో ప్రవేశాలు తీసుకొని గంట, రెండు గంటల పాటు కంప్యూటర్ సెంటర్లలో పరిజ్ఞానాన్ని నేర్చుకుంటున్నారు. డీసీఏ , పీజీడీసీఏ, మల్టీమీడియా, ఫోటోషాప్, డీటీపీ, బాడియో మోషన్, మల్టీ స్టాఫ్‌వేర్, అకౌంటింగ్, వెబ్ డిజైనింగ్ , నెట్ వర్కింగ్ తదితర కోర్స్ లలో శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కోర్సులను బట్టి వెయ్య , రూ. 2000, పదివేల వరకు పట్టణాలలో శిక్షణకు రాయితీలు సైతం కల్పిస్తున్నట్లు తెలిపారు.

కంప్యూటర్‌పై పట్టుసాధించడం మంచిది..



మార్కెట్లో జాబు కావాలన్నా కంప్యూటర్ పరిజ్ఞానం అడుగుతున్నారు. కంప్యూటర్‌పై పట్టు సాధించడం మంచిదని నేర్చుకుంటున్నానని తేజస్విని పేర్కొంది. భవిష్యత్‌లో కంప్యూటర్ ఎంతో ఉపయోగం అని పేర్కొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం..



కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరం. కంప్యూటర్ పరిజ్ఞానం లేనిదే ఏ రంగాల్లో కూడా ఉద్యోగాలు, వ్యాపారాలు చేయడం కష్టం. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు , విద్యార్థులు కళాశాల విద్యార్థులు సైతం నేర్చుకుంటున్నారు. వారికి వివిధ కోర్సుల్లో ఫీజులు రాయితీలు కల్పిస్తున్నాం

- విగ్నేష్, వినాయక కంప్యూటర్ నిర్వాహకుడు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి

ధరూరు : తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ పెడరేషన్ అధ్యక్షులుగా నియమించిన పిట్టల రవీందర్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో జోగులంబా గద్వాల జిల్లా మత్స్యకారులు, కులబంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జోగులంబా గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారులు సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నర్సింహులు కోరారు. ఆదివారం జోగులంబా గద్వాల జిల్లా స్థానిక రైల్వే గేటు వద్ద తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల జిల్లా సంఘం అధ్యక్షుడి సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముది రాజ్ సభ అధ్యక్షులు బండాప్రకాష్ ఉపాధ్యక్షులు టీ.చక్రధర్ సూచన మేరకు.. హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ దగ్గర గల మత్స్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ పెడరేషన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారకార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి తోట జనార్ధన్, ఉపాధ్యక్షులు శ్రీను,సెక్రటరీ అంజి,కోశాధికా హరి,చెనుగొనిపల్లి సొసైటీ అధ్యక్షులు రమేష్, నాయకులు కె.కె.వెంకటే,గద్వాల పట్టణ ప్రధానకార్యదర్శి డబ్బులేటి నర్సింహులు,రైల్వే ఆంజి, కులపెద్దలు, కేషవులు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో..

ధరూర్ : జోగులాంబ గద్వాల ధరూర్, ఉలెగెపల్లె, అమరవాయి, సద్దనోపల్లె, మల్దకల్, నాగర్‌దొడ్డి, తాటికుంట, గొర్లఖాన్ దొడ్డి, గట్టు,ఐజ గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, నాయకులు,వెంకట్ రాములు,గోపాల్,ఆశన్న, మీసాల కిస్టన్న సుదర్శన్,దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం చెనుగొనిపల్లిలో , గద్వాల పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాల్స్‌లో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల పట్టణంలోని దౌదర్పల్లికి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు కౌన్సిలర్ టీ.దౌలు చేతుల మీదుగా కొర్పుకుంట మధు ముదిరాజ్ ,కొర్పుకుంట పెద్ద నరసింహులు ఆదివారం రూ. 10వేల ఆర్థిక సాయం చేశారు. శనివారం దరూర్ మండలం పారుచర్ల స్టేజ్ దగ్గర ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అర్జున్ కొడుకు, వైశాలి కోడలు జమ్ములు తల్లి మృతి చెందారు. దౌదర్‌పల్లి గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం చేశారు. బీఆర్ఎస్ నాయకులు లొడ్డదౌలు, గుంటిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడంతో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంబడి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి , పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మిచెడి ఆనంద్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు కురవప జగదీష్, రజక నరసింహ తదితరులు ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణపురం గ్రామానికి చెందిన హుస్సేన్ (45) చాందిమియా, బాలకృష్ణాపురం గ్రామానికి చెందిన ఇతను ఆదివారం మధ్యాహ్నం ఆత్మహత్యానికి ప్రయత్నించినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధితుడు చెప్పిన వివరాలు ప్రకారం.. తనకు ఇద్దరు భార్యలని అయితే కాపురానికి ఎవరు రావడంలేదని ,పెద్ద భార్యను అడగగా నేను రాను అని చెప్పినదని పేర్కొన్నారు. అయితే చిన్న భార్యను అడిగానని ఆమె కూడా రాను అనీ చెప్పడంతో నా చావు కైనా వస్తారు కదా అని అనగా చావవులే అని కూడా అన్నారని తెలిపారు. అందుకు నేను ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నానని తెలిపాడు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ నిర్వహించి మహబూబ్నగర్ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

మాగనూర్ : రోడ్డు క్రాస్ చేస్తున్న బైకును లారీ ఢీకొట్టిన సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మాగనూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం దాదాపు7గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. మాగనూరు గ్రామానికి చెందిన కోల్పూర్ గోపాల్ (24) తన ఇంటి నుంచి తన భార్యకు బయటికి వెళ్ళొస్తానని చెప్పి బైకుపై వచ్చారు.. వస్తూ.. రోడ్డు క్రాస్ చేస్తుండగా లారీ మితిమీరిన వేగంతో దూసుకు వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. జాతీయ రహదారిపై వాహనాలు మితిమీరిన వేగంతో రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇదే విషయమై ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువకులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఘటన స్థలానికి మక్తల్ సీఐ సీతయ్య ఎస్సై నరేందర్ చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ తెలిపారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ జిల్లా
సోమవారం 22 మే 2023

చెరువు శిఖం భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ - కందనూలు
నాగర్ కర్నూల్ మండలం పరిధిలోని మంతటి గ్రామానికి చెందిన గార్ల చెరువు శిఖం భూమిని సాగు చేసుకుంటున్న గుండం రమణ పై చర్యలు తీసుకొని శిఖం భూమిని కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి ఆశోక్ రెవెన్యూ అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం సిపిఎం బృందం ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించింది. చెరువు అంచునే భూమి కొని ఆయనపై పట్టా ఉన్న దానికంటే ఎక్కువ సాగు చేసుకుంటున్నారు. చెరువు భూములు నాగర్కర్నూల్ పట్టణంలో అనేక చోట్లలో ఆక్రమణకు గురవుతున్నాయని అన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే ఆ భూమిని పరిశీలించి ఆక్రమణకు గురైన చెరువు భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సత్యనారాయణ, శివ కుమార్ మంతటి, గ్రామ నాయకులు శీను తిరుపతి, రాములు తదితరులు ఉన్నారు.



పిడుగు పడి తండ్రి, కొడుకు మృతి



నవతెలంగాణ- బిజినేపల్లి
పిడుగు పడి తండ్రి, కొడుకు మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లిలోని కారుకొండ గ్రామంలో ఆదివారం చోటు చేసు కున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన ఈదురు గాలులు వచ్చాయి. దీంతో వెలుగొండ గ్రామానికి చెందిన పాప కంటి నాగయ్య (54), పాప కంటి రమేష్ (23) కారుకొండ గ్రామంలో కౌలుకు పది ఎకరాల భూమిని తీసుకొని వరి సాగు చేశారు. ఆది కోతకు వచ్చే సమయంలో వరి కోత మిషన్ తో కోయడానికి వెళ్లారు. ఉరుములతో కూడిన వర్షం రావడంతో ఇద్దరే ఉన్న ట్రాక్టర్ దగ్గరికి వెళ్లి ఉండగా పిడుగు పడి ఇద్దరు తండ్రి, కొడుకులు మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు.

ఫోర్జరీ సంతకాలతో హౌసింగ్ లోన్లు

నవతెలంగాణ- కోడేరు
మండల పరిధిలోని నాగులపల్లి తండాకు చెందిన కొందరు యువకులు ఫోర్జరీ సంతకాలతో హౌసింగ్ లోన్ లకు దరఖాస్తు చేసుకున్నట్టు పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ తెలిపారు. నాగులపల్లి తండాకు చెందిన ఐదుగురు వ్యక్తులు ఫోర్జరీ సంతకాలతో హౌసింగ్ లోన్లు పొందగా ఆరో వ్యక్తి ఫోర్జరీ సంతకాలతో లోన్ పొందేందుకు ప్రయత్నిస్తుండగా దొరికిపోయినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ తెలిపారు. విషయంపై కోడేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా ఆయన తెలిపారు.

బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే..

నవ తెలంగాణ వెల్దండ
వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదివారం గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావుతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో దైవభక్తి పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరవధికసమ్మెను మరింత ఉధృతం చేస్తాం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి
గత 35వ రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వీవోఏలు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టి పట్టనట్లుగా చూస్తుందని వివో ఏలపైవివక్షను చూపుతుందని మండల సంఘం అధ్యక్షులు గండు వెంకటయ్య ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. ఆదివారం నాటికి వీవోఏలు చేపట్టిన సమ్మె 35వ రోజుకు చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షుడు గండు వెంకటయ్య, రజని, నకియా జగన్, గోపాల్, శ్రీనివాసులు, రాజు, ప్రవీణ్, కాశన్న, కురుమయ్య తది తరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా డీ ఎన్ ఆర్..

- మండల కాంగ్రెస్ నాయకులు అయ్యుబ్ పాషా



నవతెలంగాణ - ఊరుకొండ
మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న గొప్ప నాయకుడు.. మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న డాక్టర్ నిలిక్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాషా అన్నారు. ఊర్కొండ మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన మాల నాగేష్ శనివారం రాత్రి కల్వకుర్తి ప్రధాన రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ సమయంలో రేవల్లి గ్రామంలోనే ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాదారం సర్పంచ్ ద్యాప నిలిక్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతం అయ్యారు. బోరున విలపిస్తున్న నాగేష్ తండ్రి కృష్ణయ్య ని ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేశారు. డీ ఎన్ ఆర్ యువసేన పేరిట 5వేల తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే పవర్ గ్రిడ్ రిటైర్డ్ ఏఈ రాచాలపల్లి శ్రీనివాస్ రెడ్డి 3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు కుటుంబ సభ్యులకు అండజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అయ్యుబ్ పాషా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గెల్లయ్య, వార్డు సభ్యులు తారకేశ్, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, జంగయ్య, భీమయ్య, కృష్ణయ్య, బాలస్వామి మరియు యువసేన సభ్యులు శ్రీకాంత్, అమీర్, కృష్ణ, మతీన్, జమీల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

నాయనోనిపల్లిమైసమ్మ జాతరకు పోటెత్తిన జనం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నాయనోని పల్లి గ్రామ శివారులో వెలసి భక్తులకు కొంగుబంగారంగా కొలవబడుతున్న నాయనోని పల్లి మైసమ్మ దేవతకు ఆదివారం భక్తుల సందడి భారీగా పెరిగింది. ఆదివారం ఉదయం నుండి వనపర్తి, గద్వాల్, నాగర్ కర్నూల్, అచ్చంపేట, హైదరాబాద్, నంద్యాల, చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ ఎత్తున భక్తులు వచ్చి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ ఆదివారం మైసమ్మ దేవత దాదాపుగా 70 వేల మంది దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారని, హుండీ ఆదాయం 90 వేల దాకా వచ్చిందని మైసమ్మ దేవత ఈవో రంగారావు తెలిపారు.



ఇంటి వద్దకే వైద్యం..

- పాలియేటివ్ కేర్ సెంటర్
- 1,305 మంది రోగులకు నిత్యం సేవలు
- ఆసుపత్రిలోని వైద్య చికిత్సలందజేత.
- డాక్టర్ ధరణి, మెడికల్ ఆఫీసర్





నవతెలంగాణ -కందనూలు
దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు ఇంటి వద్దకే వెళ్లి వైద్యం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. పాలేటివ్ కేర్ సెంటర్ల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వృద్ధులకు చిన్నారులకు ప్రభుత్వం ఇంటి వద్దకు వెళ్లి సేవలను అందిస్తుంది. ఇందుకు సంబంధించి ఒక వైద్య బృందాన్ని ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని మండలాలను ఒక క్రమ పద్ధతిలో నమోదు చేసుకొని ఆయా మండలాల్లో కల రోగులను విజిట్ చేసి వారి ఇంటికి వెళ్లి చికిత్సలు అందిస్తారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా పాలియేటివ్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ కేర్ సెంటర్లో ఒక మెడికల్ ఆఫీసర్, ఇద్దరు నర్సులు, ఒక ఆశా వర్కర్, డ్రైవర్ ఉంటారు. ప్రత్యేక వాహనంలో వీరందరూ ఆయా నిర్దేశిత గ్రామాలకు వెళ్లి పాలేటివ్ కేర్ సెంటర్ ద్వారా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందిస్తారు. రోగుల ఆరోగ్య పరిస్థితి ఏ విధంగా ఉంది, ప్రస్తుతం వారికి ఎలాంటి మందులు అవసరం మధుమేహం ఎలాంటి టెస్టులు అవసరమవుతాయి అన్న వివరాలను నమోదు చేసుకొని అప్పటికప్పుడు ఇచ్చే మందులను విడ్చేసి పరిస్థితి విషమిస్తే ఆటువంటి రోగులను వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యాన్ని అందిస్తారు. నాగర్కర్నూల్ జిల్లాలోని 20 మండలాలకు కాను ఒక పాలియేటివ్ కేర్ బృందాన్ని ప్రభుత్వం నియమించింది. వీరంతా కూడా జిల్లాలో ఉన్నటువంటి ఒక 1,305 మంది రోగులకు నిత్యం సేవలు అందిస్తున్నారు నిర్దిష్ట గ్రామాలను నిర్ణయించుకొని ఉదయాన్నే ఆ గ్రామానికి వెళ్లి రోగి ఇంటి దగ్గరికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిలో ఏ విధంగా ఉన్నాయి అని అడిగి తెలుసుకుంటారు.

రోగులను ఆసుపత్రిలోని వైద్య చికిత్సలు అందిస్తా



ఎక్కువగా క్యాన్సర్ హెపటైటిస్ వంటి వ్యాధులు కలిగినటువంటి రోగులకే ఈ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులుగా ఉంటున్నారని డాక్టర్ ధరణి చెప్పుకొచ్చారు. వీటితోపాటు చిన్న చిన్న వ్యాధులైన బీపీ, షుగర్, కండరాల బలహీనత వంటి నొప్పుల వంటి వ్యాధులకు కూడా మందులు అందించి సరిపడా సూచనలు కూడా అందిస్తారు. ఇలాంటి అవకాశం ద్వారా ఆసుపత్రికి రాలేటువంటి వృద్ధులు చిన్నారులను ఇంటి వద్దకే వెళ్లి వైద్యం అందుతుంది.
డాక్టర్ ధరణి మెడికల్ ఆఫీసర్

గ్రూప్ -4 పరీక్షలకు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయాలి

- అదనపు కలెక్టర్ మోతిలాల్



కందనూలు : జూలై ఒకటవ తేదీన జరిగే గ్రూప్ ఫోర్ పరీక్షలకు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ ఆదేశించారు. ఆర్డీఓలు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు తహసిల్దార్లు, ఎంపీఓలతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1న తెలంగాణ రాష్ట్రంలో జరిగే గ్రూప్ ఫోర్ పరీక్షలకు సంబంధించి నాగర్కర్నూల్ జిల్లాకు దాదాపుగా 20 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాసే ఉన్నందు కేటాయించే అవకాశం ఉందని, అందువల్ల అందుకు సరిపడా పరీక్ష కేంద్రాలను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశ నుసారం మండల స్పెషల్ అధికారుల ఆధ్వర్యం లో రేపు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు ఎంపీవోలు సంయుక్తంగా పర్యటించి రేపు సాయంత్రం లోగా గుర్తించి సోమవారం మధ్యాహ్నం వరకు టీఎస్పీఎస్సీ పోర్టల్ లో అప్లోడ్ చేయా లని ఆదేశించారు. హాల్ కాపీని కలెక్టరేట్లో అదే రోజు అందజేయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఒక్కో హాల్ లో కనీసం 24 మంది విద్యార్థులు కూర్చున కలిగే విధంగా ఉండాలని, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, విద్యుత్తు, సరైన వెంటిలేషన్, తాగునీరు, మరుగుదొడ్డి వంటి సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని వివరించారు. జిల్లాలో దాదాపుగా 91 పరీక్షా కేంద్రాలను గుర్తించి వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.

రాము ఆశయాలను కొనసాగించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ వనపర్తి
అమరజీవి డి రాము ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ నాయకులు డి. రాము రెండవ వర్ధంతి సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డి. రాము స్థూపానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు, డాక్టర్. ఎల్. మురళీధర్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బి కురుమయ్య పాల్గొని ప్రసంగించారు. అమరజీవి డి. రాము దూరమై రెండు సంవత్సరాలు అవుతుందని, ఆయన లేని లోటు వారి కుటుంబానికి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని అన్నారు. యువజన సంఘం డివైఎఫ్ఐ లో చురుకైన కార్యకర్తగా పని చేశారని, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ నాయకులుగా, సిపిఎం పార్టీ పట్టణ నాయకులుగా చాలాకాలం పని చేశారని ఆయన మంచి కళాకారుడని, భవన నిర్మాణ కార్మికుడిగా వైట్ వాష్ కలిగిన పనులు చేస్తూనే పనిలో నాణ్యత ఎట్లా ఉంటుందో పార్టీ పైన కూడా అంకితభావంతో అలా కష్టపడి పని చేసే మనస్తత్వం డి. రాము ది అన్నారు. మానవత్వం లేని మత ఉన్మాదం ఉండరాదు అని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని నేడు బీజేపీ -ఆర్ఎస్ఎస్ మతోన్మాద రోజురోజుకు పెరిగి పోతుందన్నారు. ఇది దేశ సమైక్యతకు ప్రమాదమని భౌతికంగా డి .రాము లేకపోయినా, కానీ ఆయన ఆశయాలు నేటికీ ఉన్నాయని వాటి ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ వర్ధంతిలో సిపిఎం పట్టణ నాయకులు జి .మదన్, జి. బాలరాజు, జి. రాబర్ట్, గంధం గట్టయ్య, డి .దేవరాజు, డి. శ్రీనివాసులు, డి రాము సతీమణి డి. లక్ష్మి వారి కుమారుడు వినయ్ రాము వాళ్ల కుటుంబ సభ్యులు దేవదాసు, సుధాకర్, శ్యామ్, దానేలు, రత్నయ్య, భాస్కర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీకి ఘన నివాళ్లు



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో మాజీ మంత్రివర్యులు డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి నివాసంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయులు రాజీవ్ గాంధీ వర్ధంతి, నిర్వహించారు. అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. అనంతరం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజీపేట పాండు మాట్లాడుతూ ఈ దేశానికి ఎన్నో సేవలు అందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు యువతకు చేయూతనిచ్చి ప్రపంచంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసినటువంటి మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సంతోష్ రావు, రమేష్ రావు, సత్యం, భీముడు, భీమయ్య, అహ్మద్, రుద్రయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.
ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనాయకులు శ్రీ ప్రశాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పంచాయతీరాజ్ చట్టం, సైన్స్ అండ్ టెక్నాలజీ ముందు చూపుతో భారత దేశంలో ప్రవేశపెట్టిన వ్యక్తి రాజీవ్ గాంధీగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డి కృష్ణ రెడ్డి ,, తూం పల్లి మహేశ్వర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి మన్యం, బుచ్చన్న, మరియు బీసీ సెల్ నాయకులు గాండ్ల రఘు, హరీష్ గౌడ్, మైనార్టీ నాయకులు జబ్బార్, మెహబూబ్ బాషా, రాములు, నిరంజన్, మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఓట్లకోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ జపం



నవతెలంగాణ కందనూలు
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ...బీసీ కుల వృత్తి దారులకు లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని మొన్న హైదరాబాద్ లో జరిగిన మంత్రి వర్గ సమావేశంలో హరీష్ రావు చెప్పడం మరోసారి బీసీల ఓట్లు దండు కోవడానికి నని అన్నారు, బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్ లకు బడ్జెట్ కేటాయించి బడ్జెట్ రూపాయలు ఖర్చు పెట్టకుండా బీసీ నిరుద్యోగులకు 8సంవత్సరాలుగా బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు దారులకు రాయితీ రుణాలు ఇవ్వకుండా సమావేశానికి సుదర్శని ఎన్నికలు దగ్గర పడుతుండటంతో బీసీల ఓట్ల కోసం వివిధ పార్టీలు బీసీ జపం చేస్తున్నాయని అన్నారు అధికారం లోకొస్తే బీసీ డిక్లరేషన్ చేసినామనిచెప్పి పదవులలో రిజర్వేషన్ లు కల్పిస్తాం బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ ప్రకటించడం బీసీలను వంచించడమేనని మండి పడ్డారు, బీసీలకు కావలసినది, చట్ట సభలలో రిజర్వేషన్ లని కేంద్రం అధికారం లో ఉండి కూడా బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణచి వేసిన విషయాన్ని బీసీలు మరిచి పోలేదని తెలంగాణ లో బీజేపీ కి అధికారం కల్ల అని ఎద్దేవా చేశారు. అప్పుడు బీసీల ఓట్లు అడగాలని కేంద్ర ప్రభుత్వానికి మల్లేష్ గౌడ్ సూచించారు బీసీల హక్కుల కోసం మీ కులిల ప్రయత్నాలు మాని చిత్తశుద్ధితో బీసీలకు రావలసిన వాటా కల్పిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని బీసీలు స్వాగతిస్తారని అన్నారు పార్టీ నామినేటెడ్ పదవులల్లో బీసీలకు వారి జనాభా దమాస ప్రకారం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రగల్భ ఐలు పలకడం కాదు కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉండి బీసీలకు న్యాయం చేస్తామంటే ఎవరు అడ్డుపడుతున్నారో మీ అభ్యంతరం ఏంటో తెలియజేయాలి అన్నారు కేంద్ర ప్రభుత్వం మొన్న కేటాయించిన ఆర్థిక బడ్జెట్లో 75 వేల కోట్ల బడ్జెట్లో బీసీలకు కేవలం ఈ దేశంలో ఉండే బీసీలకు చాయ్ బిస్కెట్ కు కూడ సరిపోని 2000 కోట్లు కేటాయించి బీసీలను అవమాని ంచిందని కేంద్ర ప్రభుత్వంపై పడ్డారు. అధికారంలో ఉండే బీసీలకు కల్పించాల్సిన వాటా కల్పించకుండా బీసీలు మళ్ళీ నీకు అధికారం కట్టబెడతారని కలలు కనడం మీ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్త నిరంజన్ జిల్లా నాయకులు కొట్ర శ్రీనివాసులు జిల్లా కన్వీనర్ రవీందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలిక వెంకటేశ్వర్లు రైతు విభాగం సుదర్శన్ గౌడ్ రామకృష్ణ గౌడ్ విద్యార్థి విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమం ఎక్కడ?



నవతెలంగాణ- బిజినేపల్లి
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక "జీ.ఓ."లు అమలు చేసేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొమ్మిది సంవత్సరాలుగా ఒక్క జీవో కూడా అమలుకు నోచుకోవడం లేదు. సైగా సైనికుల "క్యాంటీన్ స్టోర్స్"కి పొర్ట్లలో లభించే సరుకుల మీద భారతదేశంలో 28 రాష్ట్రాలలో లేని విధంగా తెలంగాణలో మాత్రమే ఎక్కువ "టాక్స్ విధించి" సైనికులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని వెంకటయ్య అన్నారు. ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్ "పెంచక"పోగా, మిగిలిన ఖాళీల కోసం ప్రత్యేకంగా రిక్రూట్మెంట్ నిర్వహించడం లేదు. బదులు ఎకరాల అసైన్మెంట్ ల్యాండ్ కేటాయించడం లేదు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చిన వారికి ఎన్ఓసీలు ఇవ్వకుండా నానా ఇబ్బందులు గురిచేస్తున్నారు. యుద్ధ క్షేత్రంలో వీరమరణం పొందిన సైనికులకు 300 గజాల ఓపెన్ ప్లాట్, మాజీ సైనికులకు 175 గజాల ఓపెన్ ప్లాట్ కూడా కేటాయించడం లేదు. అయితే మాజీ సైనికుల కోసం ప్రభుత్వ భూమి చెందాల్సి ఉండగా ఇంకొవైపు ప్రతి జిల్లాలో హెచ్ఎండీఏ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో లేఔట్లు చేసి స్థలాలు అమ్ముతున్నారు. మాజీ సైనికుల కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ యాక్షన్ నిర్వహిస్తూ, మాజీ సైనికుల సంక్షేమం విషయంలో చొరవ చూపుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి మాజీ సైనికుల సంక్షేమం కోసం ఇవ్వాల్సిన "జీ.ఓ."లపై దృష్టి సారించి వాటిని విడుదల చేయాలని మాజీ సైనికుడు వెంకటయ్య కోరారు.

చెరువులో పడి యువకుడు మృతి

నవతెలంగాణ - తిమ్మాజీపేట
చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని బాజీపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు బాజీపూర్ గ్రామానికి చెందిన గొల్ల మధు (17). ఈనెల 19న పశువులు కాసేందుకు వెళ్లిన మధు రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో గ్రామస్థులు తమ చుట్టాల గ్రామాలలో వెతికిన ఆచూకి దొరకలేదు. ఆదివారం ఉదయం బహిర్భూమి కాని వెళ్లిన ఒకరికి చెరువులో శవం కనిపించడంతో గ్రామస్తుల సమాచారం అందించారు. తమ కుమారుడు కనిపించడం లేదని చనిపోయిన వాడు మా మధు ఏమో అని చెరువు వద్దకు వెళ్లి చూడగా మృతి చెంది యువకుడు మధు గా గుర్తించారు. శవం పూర్తిగా నీరు పట్టి ఉండడంతో బయటికి తీసేందుకు కూడా ఇబ్బంది పడ్డారు. ఎట్టకేలకు శవాన్ని చెరువులో నుంచి బయటికి తీసి అక్కడే ఉంచారు. రాత్రి వరకు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. కాగా గ్రామ సర్పంచ్ బొందయ్య పలువురు గ్రామస్తులు వెళ్లి పరిశీలించారు. మృతుడికి తండ్రి గోవింద తల్లి లక్ష్మమ్మ ఓ తమ్ముడు ఉన్నారు.

మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ - వంగూరు
జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి దున్న వెంకటేష్ వంగూరు మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై పలు అంశాలపై చర్చించి, అనంతరం మాల మహానాడు వంగూర్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా దొడ్డి విష్ణు, ప్రధాన కార్యదర్శిగా జగన్ లను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పంబల్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు చింత రవి, జిల్లా ఐకెపిసార్ ముఖ్య మల్లేష్, చెన్నయ్య నంద నేరలి సత్యం కొండల్, జగన్ మల్లేష్, పాల్గొన్నారు.

సాయికుమార్ కు సాయం



నవతెలంగాణ - ధరూర్
అమెరికాలోని పెన్సిల్వేనియాకు చెందిన గిరిధర్ రెడ్డి ఇంటర్ విద్యకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం గద్వాలలో టీపీసీసీ సభ్యులతో కలిసి తెలంగాణ వ్యాప్తంగా తన పాటల ద్వారా పేరుపొందిన సాయి కుమార్ ను గిరిధర్ రెడ్డి కలిసి కళల గొప్పతనం గురించి చెప్పి కళాకారులకు అండగా ఉండాలని ఆ ఉద్దేశంతో భాగంగా సాయి కుమార్ కు ఇంటర్ విద్యకు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొన్నారు, లక్ష్మీ పాల్గొన్నారు, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, రాం చంద్ర రెడ్డి, రాజు సాగర్, అవనిశ్, వామనపల్లి రంగస్వామి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇరు పార్టీల నాయకులు పరామర్శ



నవతెలంగాణ - వంగూరు
వంగూరు మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కడితర్ల కృష్ణమ్మ పిడుగు పాటుకు గురై చనిపోయిన సంఘటన తెలుసుకొని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మరియు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇరు పార్టీల నాయకులు కృష్ణమ్మ ఇంటికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళు అర్పించారు. మరియు సిపిఎం నాయకులు బంధువర్గాన్ని బాలస్వామి శివ రాములు కృష్ణమ్మ కుటుంబానికి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి సంపతి రాజేందర్ రెడ్డి నర్సిరెడ్డి వార్డ్ మెంబర్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



నవతెలంగాణ - వంగూరు
వంగూరు మండలంలోని ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన కొత్త బాలయ్య రోడ్డు ప్రమాదంలో (65) మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం దిండి మండలంలోని ఓ వివాహ వేడుకకు బైక్ పై వెళ్లి తిరిగి వస్తుండగా వస్తుండగా తిరుమలగిరి సమీపంలో రోడ్డు దాటుతుండగా దిండి కి సంబంధించిన కారు అతివేగంతో వచ్చి వెనక నుండి ఢీకొట్టగా బైక్ పై ఉన్న కొత్త బాలయ్య అక్కడికక్కడే మృతి చెందాడని సమాచారం పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బైకు పైనుండి పడి ఆటో డ్రైవర్ మృతి



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి
తన సొంత పనిపై బైక్ పై వెళుతున్న అబ్దుల్ హసేన్ (42) చిన్నకారు మండలం దగ్గర బైక్ అదుపుతప్పి కింద పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యుడు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి పెద్ద కొత్తపల్లి మండలం పరిధిలోని కలకోల్ గ్రామంలో ఆటో డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు, శనివారం సాయంత్రం అబ్దుల్ హసేన్ తన సొంత పనిపై చిన్నకారు వెళ్లి వస్తుండగా బైక్ పై నుండి కింద పడి ప్రమాదవశాత్తు చిన్నకారు దగ్గర మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన అబ్దుల్ హసేన్ కు భార్య నలుగురు పిల్లలు ఉన్నారు. (ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు) ఉన్నారు. భార్య నూర్జహాన్ వయసు (33) సంవత్సరాలు పెద్ద కూతురు హాజీరా(12)సంవత్సరాలుకుమారుడు తౌసిఫ్ (9) రెండవ కూతురు అల్మా మేరీ (7) కూతురుఅఫ్జల్(7)మూడవ కూతురు మహేర్ తబస్సుమ్ (4) వయస్సు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వీరిది బీద కుటుంబమని కుటుంబానికి పెద్ద దిక్కు అయినా అబ్దుల్ హసేన్ మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం, పెద్దలు మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని, భార్య నూర్జహాన్ కోరుతుంది.